SET-4

Series #CDBA/S

Q.P. Code **11/S**

Roll No. | | | | | | | | |

Candidates must write the Q.P. Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్న పత్రంలో అచ్చు వేసిన **15** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- **17** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- విద్యార్థి ప్రశ్న పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో ఉండాలి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని ఇవ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చదవాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **15** printed pages.
- Please check that this question paper contains **17** questions.
- Q.P. Code given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- **Please write down the serial number of the question in the answer-book before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు
# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

**General Instructions :**

*(i)* *Question paper is divided in 4 Sections.*

*(ii)* *It has 17 questions.*

*(iii)* *Sectio n A has 1 queston from 1 to 1.*

*(iv)* *Section B has 2 questions from 2 to 3.*

*(v)* *Section C has 7 questions from 4 to 10.*

*(vi)* *Section D has 7 questions from 11 to 17.*

*(vii)* *Attempt questions as per specific instructions.*

*(viii)* *Write Question No. in answer book before attempting it.*

**సాధారణ సూచనలు** :

*(i)* *ప్రశ్నపత్రంలో 4 విభాగాలున్నాయి.*

*(ii)* *ఇందులో 17 ప్రశ్నలున్నాయి.*

*(iii)* *విభాగం ఎ లో 1 నుండి 1 వరకు మొత్తం 1 ప్రశ్నవుంది.*

*(iv)* *విభాగం బి లో 2 నుండి 3 వరకు మొత్తం 2 ప్రశ్నలున్నాయి.*

*(v)* *విభాగం సి లో 4 నుండి 10 వరకు మొత్తం 7 ప్రశ్నలున్నాయి.*

*(vi)* *విభాగం డి లో 11 నుండి 17 వరకు మొత్తం 7 ప్రశ్నలున్నాయి.*

*(vii)* *ప్రశ్నలను నిర్దేశిత సూచనలను అనుసరించి రాయండి.*

*(viii)* *జవాబు రాయడానికి ముందు ప్రశ్న సంఖ్యను రాయండి.*

## విభాగము ఎ (Section A)

**1.** కింది గద్యాంశములను చదివి, **ఒక** దానికి కింద ఇవ్వబడిన ప్రశ్నలకు, సరియైన జవాబులను గుర్తించి రాయండి : కమమైన ళ్లీల *5×2=10*

(అ) దేశం నలుమూలలా చెల్లాచెదురుగా పడివున్న సాహిత్య గ్రంథాలన్నింటినీ సేకరించి, తాళపత్రాలలో నిక్షిప్తమై ఉన్న కావ్యాలను పండితులచేత పరిష్కరింపజేసి, వాటికి శుద్ధ ప్రతులు తయారు చేయించి తెలుగు జాతికి సాహిత్య సౌరభాన్ని అందించిన తెలుగు సూర్యుడు ఛార్లెస్ ఫిలిప్ బ్రౌన్. బ్రౌన్ 1798 నవంబర్ 10వ తేదీన కలకత్తాలో జన్మించాడు. రెవరెండ్ డేవిడ్ బ్రౌన్, ఫ్రావిన్స్ కౌలే దంపతులు ఆయన తల్లిదండ్రులు. డేవిడ్ బ్రౌన్ చర్చిలో పనిచేసేవాడు. హిందూ మతాన్ని గురించి బాగా తెలుసుకోవడానికి సంస్కృత భాషను నేర్చుకున్నాడు. ఒక ధార్మిక పాఠశాలను స్థాపించాడు. తన కుమారులకు తానే చదువు చెప్పేవాడు. హిబ్రూ భాషలో స్వయంగా పండితుడైన డేవిడ్ బ్రౌన్ గ్రీక్, అరబిక్, లాటిన్, సిరియన్, పార్సీ భాషలను నేర్చుకోవాలని తన విద్యార్థులను ప్రోత్సహించేవాడు.

బ్రౌన్ 13 సంవత్సరాల వయస్సులో తండ్రి చనిపోయాడు. అప్పటి నియమనిబంధన ప్రకారం ఇండియాలో తమ కొలువులో ఉండి మరణించిన వారి పిల్లలను సర్వీసులో చేర్చుకొని ఉద్యోగాలివ్వాలి. బ్రౌన్ కుటుంబం లండన్ వెళ్ళిపోయింది. అక్కడే బ్రౌన్ కాలేజ్‌లో చేరాడు. హిందూస్థానీ భాష నేర్చుకున్నాడు. తాము శిక్షణకు పంపిన విద్యార్థులను భారతదేశంలో ఎక్కడికి పంపాలో ముందే నిర్ణయించేవారు. అలా బ్రౌన్ 1817 ఆగస్టు 4 న మద్రాసులో ఈస్ట్ ఇండియా

కంపెనీ ఉద్యోగంలో చేరాడు. ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా మద్రాసులో వెలగపూడి కోదండరామ పంతులు దగ్గర తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని సంపాదించాడు.

1820 ఆగస్టు నెలలో కడపలో బ్రౌన్ ఉద్యోగ జీవితం ప్రారంభమైంది. కడప డిప్యూటీ కలెక్టర్‌గా చేరాడు. కలెక్టర్ హన్‌బెరీ తెలుగులో చాలా స్పష్టంగా మాట్లాడేవాడు. అతని కంటే బాగా తెలుగు నేర్చుకోవాలనే పట్టుదలతో బ్రౌన్ రెండేళ్ళలో హన్‌బరీని మించిపోయాడు. తెలుగు భాషా సాహిత్యాల అధ్యయనం కొనసాగించాడు. అప్పుడు ఆయనకు అబేదుబాయ్ అనే ఫ్రెంచి మతగురువు రాసిన "హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ నెరిమనీస్" అనే గ్రంథం లభించింది. అందులో హిందూ ఆచార సంప్రదాయాల గురించి, వేమన గురించి గొప్పగా రాసి ఉండడం గమనించాడు. తాను పనిచేస్తున్న కడప ప్రాంతంలోనే గొప్పకవి ఉన్నాడని చాలా ఆనందపడ్డాడు. వేమన పద్యాలను సేకరించడం మొదలు పెట్టాడు. దాదాపు మూడువేల పద్యాలు సేకరించి అచ్చువేయించాడు. ఆంగ్లంలోనికి అనువదించాడు. వేమన శతకమే కాకుండా మరో ఎనభై శతకాలను సేకరించాడు. ఆయన అంతటితో ఆగలేదు. తెలుగు ప్రబంధాలు, ఇతర ముఖ్యమైన గ్రంథాలు కూడా అచ్చు వేయించాడు. తెలుగు వ్యాకరణం, తెలుగు వాచకాలు, ఛందస్సుపైన వ్యాసాలు, కాల నిర్ణయ పట్టికలు, ఇతర సంబంధ రచనలు చేశాడు. ఎంతో శ్రమపడి తెలుగు-ఇంగ్లీషు బ్రౌణ్య నిఘంటువును తయారుచేశాడు. 36 పురాణేతిహాసాలను సేకరించాడు. కాశీఖండము, పద్మపురాణము, భాగవతము, భారతము, భాస్కర రామాయణము, విష్ణుపురాణము, శ్రీకాళహస్తి మహాత్యముల,

రాఘువపాండవీయం, రంగనాథ రామాయణం, పల్నాటి వీరచరిత్ర మొదలైన వాటికి పాఠనిర్ణయం చేయించి శుద్ధ ప్రతులు రాయించాడు. అచ్చువేయించాడు. బ్రౌన్ హిందూ సమాజ సంప్రదాయాలలో ఏనాడు జోక్యం కల్పించుకోలేదు. మన మతాచారాలను గౌరవించాడు.

"మేము తెలుగువాళ్ళం, మా మాతృభాష తెలుగు" అని చెప్పుకోవడం నామోషీగా భావించే వారున్నరోజుల్లో తెలుగు భాషకు ఏ వ్యక్తీ చేయలేనంత విశేషమైన సేవచేసి తెలుగువారి బావుటా గగనవీధుల్లో ఎగిరేలా చేసిన ఘనుడు ఛార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్.

**ప్రశ్నలు :**

(i) బ్రౌన్ ఎన్ని శతకాలను సేకరించాడు ?

(A) 80 (B) 40

(C) 90 (D) 50

(ii) బ్రౌన్ తెలుగులో ప్రాథమిక జ్ఞానాన్ని ఎవరి దగ్గర సంపాదించాడు ?

(A) రామప్ప పంతులు

(B) వేమన

(C) వెలగపూడి కోదండరామపంతులు

(D) సూర్యనారాయణ

(iii) బ్రౌన్ ఎన్ని పురాణేతిహాసాలను సేకరించాడు ?

(A) 63 (B) 36

(C) 46 (D) 56

(iv) ''హిందూ మేనర్స్, కస్టమ్స్ అండ్ సెరిమనీస్'' అనే గ్రంథం రాసినదెవరు

(A) బ్రౌన్

(B) అబేదుబాయ్

(C) వెలగపూడి కోదండరామపంతులు

(D) గురజాడ అప్పారావు

(v) బ్రౌన్ తండ్రి ?

(A) ఫిలిప్స్ బ్రౌన్ (B) డేవిడ్ బ్రౌన్

(C) నెల్సన్ బ్రౌన్ (D) ఎవరూ కాదు

**లేదా (OR)**

(అ) చారిత్రక కావ్యాలు అటు పౌరాణికాలూ కాదు ఇటు పూర్తిగా కల్పితాలూ కాదు. నిజ స్థితికి కల్పనలు అద్దిరచింపబడినయే చారిత్రక కావ్యాలు. చరిత్రరచనకీ కావ్య రచనకీ తేడా ఉన్నా పరస్పర ఉపయోగాలు, పరస్పర ఆశ్రమాలు, చరిత్రకి కావలసిన అత్యవసరమైన ప్రామాణికత కావ్యంలో కనిపించికపోవచ్చు. కానీ చారిత్రక కావ్యాలకు యథార్థాలు పునాదులు. ఆ యథార్థాలను స్వతంత్రతలో భావగర్భితంగా చమత్కారంగా చెప్తాడు కవి. ఎంత కల్పన చేసినా కవి తనకాలం నాటి సంఘాన్ని పూర్తిగా విస్మరించలేడు కాబట్టి చరిత్రకి, కావ్యానికి అవినాభావ సంబంధం ఉంటుంది. చారిత్రక కావ్యం అంటే ఏమిటి ? రాజులు, రాజవంశాలు, రాజుల నాటి సాంఘిక రాజకీయ సంఘటనలు, సంస్థానాధీశులు, ప్రముఖవ్యక్తులు, వారి ఇతి వృత్తాలు, ముద్ధాలు మొదలైన సంఘటనలు ఆధారంగా

రాయబడిన వాటిని చారిత్రక కావ్యాలు అనవచ్చు. చారిత్రక కావ్యాలు ఇంతకు ముందు చెప్పినట్టుగా సత్యా సత్యాల కలయిక అని చెప్పాలి. అందుకని కొన్ని చారిత్రక కావ్యాలలో రాజులు చేయని పనులు చెప్పటం, సంబంధం లేని వాటిని ఉన్నట్టు వివరించడం, యుద్ధాలను, జయాపజయాలను తారుమారు చేయడం వంటివి సర్వసాధారణంగా కనిపిస్తాయి. ఇటువంటివి లేకుండా కేవలం వాస్తవాలనే రచిస్తే అది చరిత్ర అవుతుంది తప్ప కావ్యం అవదు కదా ! రాజాశ్రయం వల్ల తెలుగు సాహిత్యం వికాసం పొందడం వల్ల చారిత్రక కావ్యాలను కవులు రాశారని తెలుస్తోంది. కొందరికి మన సంస్కృతి పట్ల, మన వీర పురుషుల పట్ల గల అభిమానం చారిత్రక కావ్యాల సృష్టికి కారణమైంది. చారిత్రక కావ్యాల వల్ల ఆనాటి జీవిత విధానాలు, రాజుల పరిపాలనా పద్ధతులు, రాజుల ఘన కార్యాలు, ప్రవృత్తులు, మత రాజకీయ పరిస్థితులు, నాగరికత, కళలు, క్రీడలు, వస్త్రధారణ మొదలైన విశేషాలు, వాణిజ్య సంబంధమైన విషయాలు, దాన వీర కరుణ రస ప్రవృత్తులు తెలుసుకొనే అవకాశం ఏర్పడుతుంది. పలనాటి వీరుల గాధ ఆంధ్రులకి చిరపరిచితమే. పలనాటి యుద్ధం ఆనాటి పలనాటి సీమకు పాలకులైన హైహయ వంశీకులకు దాయాది భాగానికై సంభవించిన కుటుంబ కలహమే. అన్నదమ్ముల మధ్య ''కారెంపూడి'' రణరంగ పౌరుష ప్రతీకారాలకి నిలువుటద్దంగా పలనాటి యుద్ధం జరిగింది. ఆచారిత్రక వీరగాధని కవి సార్వభౌముడైన శ్రీనాథుడు ''పలనాటి వీరచరిత్ర'' అనే ద్విపద కావ్యంలో అత్యంత అత్యద్భుతంగా, మనోహరంగా వర్ణించి ప్రజాకవి అయ్యాడు.

**ప్రశ్నలు :**

(i) ఏవి పరస్పర ఆశ్రమాలు ?

(A) రాజ్యాలు, సంస్థానాలు

(B) చరిత్రరచన, కావ్యరచన

(C) సంస్కృతి, సాహిత్యాలు

(D) పౌరాణిక రచన చారిత్రక రచన

(ii) దేనికి ప్రామాణికత అవసరం ?

(A) చమత్కార రచనకు

(B) చరిత్ర రచనకు

(C) కావ్యరచనకు

(D) యుద్ధవర్ణనకు

(iii) చారిత్రక కావ్యాలు సత్యాసత్యాల కలయిక అని చెప్పడానికి కారణం ?

(A) రాజులు చేయని పనులు చెప్పడం

(B) సంబంధం లేని వాటిని ఉన్నట్లు వివరించడం

(C) యుద్ధాలను, జయాపజయాలను తారుమారు చేయడం

(D) పైవన్నీ

(iv) చారిత్రక కావ్యానికి అవినాభావ సంబంధం ఉంది అని ఎలా చెప్పవచ్చు ?

(A) కవులు చరిత్ర రచనలో పాల్గొనడం వల్ల

(B) కవులు తనకాలం నాటి సమాజాన్ని విస్మరించలేదు కాబట్టి

(C) కవులకు చరిత్ర మీద ప్రేమ ఉంటుంది కాబట్టి

(D) రాజులు కవులను పోషిస్తారు కాబట్టి

(v) పలనాటి వీరచరిత్ర కావ్యాన్ని రాసిందెవరు ?

(A) పోతన

(B) శ్రీనాథుడు

(C) భర్తృహరి

(D) మాదయగారి మల్లన

## విభాగము బి (Section B)

**2.** కింది విషయాన్ని గురించి వివరిస్తూ మిత్రుడుకి లేఖ రాయండి : *1×5=5*

(a) హైదరాబాద్‌లోని 'రెయిన్ బో' పాఠశాలలో చదువుతున్న వేణు ఇటీవల తమ పాఠశాలలో జరిగిన "విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను గురించి తెలియజేస్తూ" ఉత్తర ప్రదేశ్ లోని నోయిడాలో నివసిస్తున్న తన మిత్రుడు 'అక్షత్'కు రాసినట్లుగా లేఖ రాయండి.

**లేదా (OR)**

(b) 'నేత్రదానం' చేయవలసిందిగా అందరినీ ప్రోత్సహిస్తూ, ప్రచురించాలని కోరుతూ పత్రికా సంపాదకునకు లేఖ రాయండి.

**3.** కింది వానిలో ఏదైనా ***ఒక*** అంశమును గురించి సుమారు 200 పదాలకు మించకుండా వ్యాసం రాయండి : *1×8=8*

(i) విజ్ఞాన శాస్త్రాభివృద్ధి – మానవాభ్యుదయం

(ii) నాకు నచ్చిన పుస్తకం

(iii) అణుశక్తి

(iv) బోధనాభాషగా తెలుగు

## విభాగము సి (Section C)

**4.** సంధులకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి, రాయండి : *4×1=4*

(i) ''పడ్వాదులు పరంబగునపుడు 'ము' వర్ణమునకు లోపపూర్ణ బిందువులు విభాషగనగు''

(A) రుగాగమ సంధి (B) టుగాగమ సంధి

(C) పడ్వాది సంధి (D) పుంప్వాదేశ సంధి

(ii) 'రుగాగమ సంధి' కి ఉదాహరణ ?

(A) మోసపోక (B) చిట్టెలుక

(C) బీదరాలు (D) చిట్టచివర

(iii) 'వాడుగొట్టె' ఇది ఏ సంధి ?

(A) త్రిక సంధి (B) గసడదవాదేశ సంధి

(C) రుగాగమ సంధి (D) పడ్వాది సంధి

(iv) ''మనుమ + ఆలు'' కలిపి రాయగా ?

(A) మనుమరలు

(B) మనవఆలు

(C) మనుమఆలు

(D) మనుమరాలు

(v) 'చిట్టెలుక' – ఈ పదం ఏ సంధికి చెందింది ?

(A) పడ్వాది సంధి

(B) రుగాగమ సంధి

(C) ద్విరుక్తటకార సంధి

(D) టుగాగమ సంధి

**5.** ఛందస్సుకు చెందిన కింది వానిలో **నాలుగు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి : *4×1=4*

''మా సర్దారుడు తొందరన్ బడి యసన్మార్గంబునన్ బోయె నీ''

(i) పై పద్యపాదం ఏ వృత్తపద్యానికి చెందింది ?

(A) ఉత్పలమాల (B) చంపకమాల

(C) శార్దూలం (D) మత్తేభం

(ii) పై పద్యపాదంలో గల గణాలు ?

(A) భ, ర, న, భ, భ, ర, వ (B) న, భ, ర, న, మ, య, వ

(C) న, జ, భ, జ, జ, జ, ర (D) మ, స, జ, స, త, త, గ

(iii) పై పద్యపాదంలో మతిమైత్రిస్థానం ఎన్నవ అక్షరం ?

(A) 10 (B) 11

(C) 13 (D) 14

(iv) పై పద్యపాదంలో మొత్తం ఎన్ని అక్షరాలుంటాయి ?

(A) 19 (B) 20

(C) 21 (D) 22

(v) పై పద్యపాదంలో 'స' గణాలు ఎన్ని ?

(A) 1 (B) 2

(C) 3 (D) 4

**6.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు, సరైన జవాబులను గుర్తించి రాయండి : *2×1=2*

(i) 'జయశ్రీ' ఇది ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) రూపక సమాసం (D) బహువ్రీహి సమాసం

(ii) ''అన్య పదార్థ ప్రధానమైనది'' ఏ సమాసం ?

(A) ద్విగు సమాసం (B) ద్వంద్వ సమాసం

(C) బహువ్రీహి సమాసం (D) రూపక సమాసం

(iii) ఈ క్రింది వానిలో ద్వంద్వ సమాసానికి చెందిన ఉదాహరణ ?

(A) అహర్నిశలు (B) సంసారసాగరం

(C) మహాత్ములు (D) త్రిజగములు

**7.** కింది వానిలో **రెండు** ప్రశ్నలకు సరైన జవాబులను గుర్తించి రాయండి : *2×1=2*

(i) ''హనుమంతుడు సముద్రమును దాటెను. మహాత్ములకు సాధ్యం కాని కార్యం కలదా !'' ఇందులోని అలంకారం ?

(A) క్రమాలంకారం

(B) అతిశయోక్తి అలంకారం

(C) అర్థాంతరన్యాసాలంకారం

(D) ఉపమాలంకారం

(ii) ఉపమానమునకును, ఉపమేయమునకును సామ్యము చెప్పుటను' ఏ అలంకారం అంటారు ?

(A) ఉపమాలంకారం

(B) అర్థాంతరన్యాసాలంకారం

(C) అతిశయోక్తి అలంకారం

(D) క్రమాలంకారం

(iii) 'ఉపమ' అనగా ఏమి ?

(A) పోలిక

(B) కోరిక

(C) తీరిక

(D) తేలిక

8. కింది జాతీయాలలో ***రెండింటికి*** అర్థములు రాసి, సొంతవాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(i) చమత్కారం
(ii) కన్నుల పండుగ
(iii) శ్రీకారం చుట్టు
(iv) ఎముకలేని చేయి

9. కింది వాటిలో ***రెండు*** సామెతలకు అర్థాలు రాయండి : *2×1=2*

(i) చేతులు కాలిన తరువాత ఆకులు పట్టుకొన్నట్లు.
(ii) తన్నితే బూరెల బుట్టలో పడ్డట్టు.
(iii) నిండుకుండ తొణకదు.
(iv) తాచెడ్డ కోతి వనమెల్ల చెరచినట్లు.

10. కింది పదాలలో ***రెండింటికి*** సరైన పర్యాయపదాలను ఎన్నుకొని రాయుము : *2×1=2*

(i) ''కౌముది''
(A) కలువ, తామర
(B) వెన్నెల, చంద్రిక
(C) కైరవం, జ్యోత్స్న
(D) చీకటి, చంద్రిక

(ii) ''నభము''
(A) నేల, గగనం
(B) వాసము, వాతము
(C) ఖచారం, ఖద్యోతు
(D) ఆకాశం, నింగి

(iii) ''అవలం''
(A) నిప్పు, అగ్ని
(B) గాలి, వాయువు
(C) నీరు, జలము
(D) మంట, మారుతం

## విభాగము డి (Section D)

**11.** కింది వానిలో ఏదైనా **ఒక** ప్రశ్నకు జవాబు రాయండి : *1×2=2*

(i) విద్యానగరం ఒక విద్యాలయం కదా ! దాని ఆవరణ వాతావరణం ఎలా ఉంది ?

(ii) మహిళావరణం పుస్తక ప్రచురణలో సంపాదకులకు సహాయ పడిన వారెవరు ?

**12.** కింది ప్రశ్నలలో ***ఒక*** దానికి క్లుప్తంగా జవాబు రాయండి : *1×4=4*

(i) 'ధన్యుడు' అనే పాఠంలోని మంథరుని మాటలను మీరు సమర్థిస్తారా ? ఎందుకు ?

(ii) చరిత్ర నిర్మాతలుగా స్త్రీలు ప్రధానంగా ఉన్నారనే భావన సంపాదకులకు కలగడానికి గల కారణాలను వివరించండి.

**13.** కింది వానిలో ***రెండింటికి*** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) అన్నాయ్ ! ఈ లెక్క చెప్పి పడుకోకూడదా !

(ii) సత్సంగతి కంటె లోకమందు మేలేదియు లేదు.

(iii) ఊహలకూ, ఆలోచనలకూ లేని పరిమితులు పనిలో ఉన్నాయి.

(iv) అవి గోరంత దీపాలే కావచ్చు, ఏనాటికో ఒక నాటికి అవి కొండంత వెలుగునిస్తాయి.

**14.** కింది పద్యాలలో ***ఒక*** దానికి ప్రతిపదార్థం రాయండి : *1×7=7*

(i) ఆ కంఠంబుగ నిప్డు మాధుకర భిక్షాన్నంబు భక్షింపగా
లేకున్నంగడునంగలార్చెదవుమేలే ? లెస్స ! శాంతుండవే !
నీకంటెన్ మతిహీనులే కటకటా ! నీవార ముష్టింపచుల్
శాకాహారులు గంధభోజులు, శిలోంఛ ప్రక్రముల్ తాపసుల్ !

(ii) చిక్కని పాలపై మిసిమిజెందిన మీగడ పంచదారతో
మెక్కిన భంగినీవిమల మేచకరూప సుధారసంబునా
మక్కువ పళ్ళెరంబున సమాహిత దాస్యమనేటిదోయిటన్
దక్కెనటంచు జుఱ్ఱెదను దాశరథీ కరుణాపయోనిధీ !

**15.** కింది వానిలో ***ఒక*** ప్రశ్నకు, జవాబు రాయండి : *1×4=4*

(i) నైతిక విలువలంటే ఏమిటి ? మీరు గమనించిన విలువల్ని పేర్కొనండి.

(ii) హనుమంతుడు సముద్రాన్ని లఘించిన విధానాన్ని కవి ఎలా వర్ణించాడు ?

**16.** కింది వానిలో ***రెండింటికి*** సందర్భసహిత వ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) మాతా ! తప్పు సైరింపుమీ !

(ii) ప్రవాహ తరంగాలు ఆకాశానికెగిశాయి.

(iii) పద్య సంత్రానంతో చింతలు పారిపోతాయా ?

(iv) నీవు శిష్యగణముంగొని చయ్యనరమ్ము.

**17.** కింది వానిలో ***రెండు*** ప్రశ్నలకు, వ్యాసరూప సమాధానాలు రాయండి : *2×4=8*

(i) రామ లక్ష్మణులు విశ్వామిత్ర యాగాన్ని రక్షించిన వృత్తాంతాన్ని తెల్పండి.

(ii) సీతారాముల వివాహ వృత్తాంతాన్ని రాయండి.

(iii) సీతాపహరణం గురించి రాయండి.

(iv) రావణుని చంపి శ్రీరాముడు పట్టాభిషిక్తుడై రాజ్యాన్ని పాలించిన విధానాన్ని తెలపండి.